teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 65 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 9 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి రాఖీ శుభాకాంక్షలు



హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళా సాధికారత కోసం ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశామని చెప్పారు. ఆడబిడ్డలకు ఆర్థిక సాధికారతే అసలైన రక్షాబంధన్ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కూడా రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

# ఆధార్ అప్డేట్ లేకుంటే.. నో జీరో టికెట్

**ఫోటో, చిరునామా గుర్తించడంలో ఇబ్బందులు**

**స్పష్టం చేసిన కండక్టర్లు, అధికారులు**



హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): ఎన్నికల్లో హామి ఇచ్చిన విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ

మిగతా 2 లో





# ఏసీబీ అధికారుల పేరుతో ఫేక్ కాల్స్

## ప్రజలను అలర్ట్ చేస్తూ ఏసీబీ నోట్ రిలీజ్

**నమ్మకూడదు.. మోసపోవద్దని సూచనలు**

ప్రజలను అలర్ట్ చేస్తూ తెలంగాణ ఏసీబీ నోట్ రిలీజ్ చేసింది. ఏసీబీ అధికారుల పేరుతో వస్తున్న ఫేక్ కాల్స్ నమ్మకూడదని మోసపోకూడదని సూచించింది. యాంటీ కరప్షన్ బ్యూరో అధికారుల పేరుతో గవర్నమెంట్ ఉద్యోగులకు బెదిరింపు కాల్స్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఇలాంటి ఫాల్స్ కేసులు అవాయిడ్ చేయాలని సూచించారు.

హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): స్కామ్‌లో ఇరుక్కుని బాధితుడిగా మారకూడదన్నారు. ఏసీబీ ఎప్పుడూ పబ్లిక్ సర్వెంట్స్‌కు కాల్ చేసి డబ్బులు డిమాండ్ చేయదని కేసులు రిజిస్టర్ చేస్తామని, మనీ ఇస్తే కేసు రిమూవ్ చేస్తామని చెప్పదన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా లంచం అడగడం నేరమని ఇలాటి కాల్స్ వస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ 9440446106, ఫేస్ బుక్ TELANGANA ACB, ట్విట్టర్ @TELANGANAACBకి రిపోర్ట్ చేయాలన్నారు.



## రాఖీ సందర్భంగా ప్రత్యేక విజ్ఞప్తి

**ప్రజలకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు**

హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): రాఖీ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేకంగా ఓ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం

మిగతా 2 లో

# టెన్త్, ఇంటర్ విద్యార్థుల అటెండేన్స్‌పై సీబీఎస్ఈ ఫోకస్

**పరీక్షలు రాయాలంటే 75% అటెండేన్స్ ఉండాలని స్పష్టం**

**75% కి తక్కువైతే పరీక్షలకు హాజరు కాలేరని బోర్డు హెచ్చరికలు**






## బీఆర్ఎస్ హయాంలో..వావి వరుసలు లేకుండా ఫోన్ ట్యాపింగ్

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ హయాంలో వావి వరుసలు లేకుండా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిట్ విచారణ ముగిసిన అనంతరం మీడియాతో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విచారణంలో

మిగతా 2 లో



# త్వరలో బీజేపీ లోకి ఐదుగురు ఎమ్మెల్యేలు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు**

**ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతాం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంచలన వ్యాఖ్యలు**


తెలంగాణ బ్యూరో, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు.. కారు దిగి అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయిన సంగతి తెలిసిందే. దీంతోపాటు గత

మిగతా 2 లో

## 665 పేజీల కాళేశ్వరం నివేదిక ప్రతులను మాకు అందజేయాలి


**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరిన హరీష్ రావు**

**రెండు వినతిపత్రాలను సీఎస్‌కు అందజేత**



హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను తమకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కోరారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో

మిగతా 2 లో



## తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

**అమ్మవార్లను కరెన్సీ నోట్లు, పూలతో విశేషంగా అలంకరణ**

**పెద్ద సంఖ్యలో సామూహిక వ్రతాలు నిర్వహించిన భక్తులు**

.. వివరాలు 2లో

# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

**బండి సంజయ్‌ని కేటీఆర్ డిమాండ్**

**బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్**

**ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్**



హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని

మిగతా 2 లో

## ఉజ్వల యోజన లబ్ధిదారులకు కేంద్రం గుడ్ న్యూస్

**గ్యాస్ రాయితీ 2025-26 సం వరకు కొనసాగింపు**





## హైదరాబాద్లోనే ఉన్నాం.. సాయంత్రంలోగా చంపేస్తాం..

**ఎంపీ రఘునందన్ రావుకు ఆగని బెదిరింపు కాల్స్**

**బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఇది ఆరోసారి**

**రంగంలోకి దిగిన పోలీసులు ముమ్మర దర్యాప్తు**







## రాఖీ స్పెషల్ పేరుతో బస్సు సర్వీసులు

**రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ కీలక నిర్ణయం**

.. వివరాలు 2లో

# త్వరలో బీజేపీలోకి ఐదుగురు ఎమ్మెల్యేలు

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ 10 ఏళ్ల ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ ప్రస్తుత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. కేసులు, సిట్‌లు, కమిషన్లు, విచారణలు, దర్యాప్తులు అంటూ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీనికితోడు బీజేపీ కూడా అటు బీఆర్ఎస్‌పై.. ఇటు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉంది. ఇక ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. రేపు బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో ఎందులో చేరాలని తర్జన భర్జన పడిన గువ్వల బాలరాజు.. చివరికి కాషాయ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని పేర్కొన్నారు. ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు త్వరలోనే కాషాయ తీర్థం పుచ్చుకోనున్నట్లు వివరించారు. అయితే ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు ఎవరు అనేది మాత్రం తెలంగాణ బీజేపీ చీఫ్ వెల్లడించలేదు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామని అన్నారు. వారు బీజేపీలో చేరే తేదీలతో సహా అన్ని వివరాలు వెల్లడిస్తామని రాంచందర్ రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేని ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు బీజేపీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు.



ఇక బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో చేరేది ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రమే కాదని.. రానున్న రోజులు ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఆగస్ట్ 10వ తేదీ (ఆదివారం) రోజున అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయ పార్టీలో చేరనున్నట్లు వివరించారు. ఇది బీజేపీలో చేరికలకు తొలి అడుగు మాత్రమేనని.. ఇక నుంచి వలసలు పెరుగుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాషాయ తీర్థం పుచ్చుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న ఫోన్ ట్యాపింగ్ కేసుపైనా రాంచందర్ రావు స్పందించారు. ఈ కేసును సిట్ కాకుండా సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు ఎవరు అనేది బయటికి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో ఓడిపోతామనే భయంతోనే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలు నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. ఇక దేశంలో ఓటర్ల జాబితా వివరాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు.. ఆయన అసహనానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి బీసీల మీద కొత్తగా ప్రేమ వచ్చిందంటూ రాంచందర్ రావు వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు.

# ఆధార్ అప్డేట్ లేకుంటే.. నో జీరో టికెట్

మొదటి పేజీ తరువాయి

ప్రాంతానికి చెందినవారు అయితే ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఉచితంగా ప్రయాణించొచ్చు. అందుకోసం ఆధార్ కార్డు చూపిస్తే సరి. కండక్టర్ జీరో టికెట్ జారీ చేస్తారు. అయితే ఇటీవల ఈ పథకానికి సంబంధించి కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అర్హులు ఆధార్ కార్డ్స్ అప్ డేట్ చేయకుంటే.. జీరో టికెట్స్ ఇవ్వలేం అని.. కండక్టర్లు స్పష్టం చేస్తున్నారు. ఈ కారణంగా ప్రయాణించే మహిళలు, ఆర్టీసీ కండెక్టర్ల మధ్య వాగ్వాదాలు కామన్ అయ్యాయి. ఐతే నేపథ్యంలో.. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఇకపై ఉచితంగా బస్సు ప్రయాణం చేయాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్‌డేట్ చేసి ఉండాలని అధికారులు తెలిపారు. 'జీరో టిక్కెట్' జారీ చేసే సమయంలో ఆధార్ కార్డులో అప్‌డేట్ చేసిన ఫొటోతో పాటు తెలంగాణ చిరునామా ఉండాలని చెప్పారు. ఇటీవల పథకాన్ని అమలు చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ముఖ్యంగా నివాస ధృవీకరణ విషయంలో అవాంతరాలు తలెత్తుతుండడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ హయాంలో.. వావి వరుసలు లేకుండా ఫోన్ ట్యాపింగ్

మొదటి పేజీ తరువాయి

సిట్ అధికారులకు పలు ఆధారాలు అందిచినట్టు బండి సంజయ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు సిట్ అధికారులు వెల్లడించారని ఆయన చెప్పారు.

ఆ జాబితాలో రేవంత్, హరీష్ పేర్లు కూడా ఉన్నాయి..

బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ నే ఎక్కువగా ట్యాప్ చేశారని బండి సంజయ్ అన్నారు. అధికారులు చూపించిన వివరాలు చూసి షాక్ కు గురైనట్టు తెలిపారు. 'మావోయిస్టుల జాబితాలో మా పేర్లు చేర్చి ట్యాప్ చేశారు. ఆ జాబితాలో రేవంత్, హరీష్ రావు పేర్లు కూడా ఉన్నాయి. ట్యాపింగ్ జరుగుతోందని నేను అప్పట్లోనే చెప్పా. బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నా చుట్టూ నిఘా పెట్టారు. మా ఇంట్లో సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ కూతురు, అల్లుడి ఫోన్లను కూడా ట్యాప్..?**

కేసీఆర్ హయాంలో సామాన్యులు కూడా ఫోన్లు మాట్లాడలేకపోయారు. కేసీఆర్ కూతురు, అల్లుడి ఫోన్లనూ ట్యాప్ చేశారు. వ్యాపారస్థఉల ఫోన్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డారు. గతంలో ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద పట్టుకున్న రూ. 7కోట్లు ఏమయ్యాయి.? టీఎస్‌పీఎస్సీ పేపర్లు లీక్ కేసు విచారణ చేస్తున్న జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు సిట్ అధికారులు నాకు చెప్పారు. ఎవరితో ఎంతసేపు మాట్లాడారన్న డేటాను సిట్ అధికారులు చూపించారు. మునుగోడు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో.. రాజకీయ నేతలతో మాట్లాడిన డేటాను సిట్ అధికారులు నాకు చూపించారు' అని బండి సంజయ్ చెప్పారు.

**కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్ట్ చేశారా..?**

'ఈ కేసును ఇంకా ఎంతకాలం సాగదీస్తారు.. ఇప్పటి వరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్ట్ చేశారా..? ప్రభాకార్ రావు, కిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలి. ట్యాపింగ్ కేసు నిందితులను రేవంత్ సర్కార్ కాపాడే ప్రయత్నం చేస్తోంది. వ్యాపారస్థుల ఫోన్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డారు. ఎన్నికల సమయంలో దొరికిన డబ్బంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయి.. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ కు క్లీన్ చిట్ ఇచ్చారు. కేసీఆర్ ను అరెస్ట్ చేయబోమని ప్రకటించారు. కేసీఆర్ ఏం చెబితే రేవంత్ అదే మాట్లాడతారు. కేసీఆర్ ను అరెస్ట్ చేయబోమని చెప్పడానికి రేవంత్ ఎవరు..? ఆ విషయం చెప్పాల్సి వస్తే విచారణ అధికారులు చెప్పాలి' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# టెన్త్, ఇంటర్ విద్యార్థుల అటెండేన్స్‌పై సీబీఎస్ఈ ఫోకస్




హైదరాబాద్, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): CBSE బోర్డు విద్యార్థుల అటెండేన్స్ పై కఠినమైన చర్యలు తీసుకుంటుంది. దింతో 2025-26 విద్యా సంవత్సరానికి టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అటెండేన్స్ గురించి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఓ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో 2026 బోర్డు పరీక్షలు రాయాలంటే విద్యార్థులకి కనీసం 75% అటెండేన్స్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకవేళ 75% కంటే అటెండేన్స్ తక్కువ ఉంటే బోర్డు పరీక్షలకు హాజరు కాలేరని బోర్డు హెచ్చరించింది. ఏదైనా అనారోగ్యం కారణంగా లేదా అత్యవసర వైద్య పరిస్థితులు, కుటుంబ సభ్యుల మృతి, జాతీయ లేదా అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనడంలాంటి కారణాలు ఉన్న విద్యార్థులకు దీని నుండి మినహాయింపు ఉంటుంది. అటెండేన్స్ రికార్డులో తేడాలు ఉన్న, అటెండేన్స్ డేటాని తారుమారు చేసిన కూడా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని బోర్డు తేల్చి చెప్పింది. ముందుగా అనుమతి లేకుండా స్కూల్ రాకపోతే కూడా అటెండాన్స్ కోత పడుతుంది. ప్రతివిద్యా సంవత్సరం మొదట్లోనే తల్లిదండ్రులు, విద్యార్థులకు అటెండేన్స్ రూల్స్ అలాగే వాటిని పాటించకపోతే ఎం జరుగుతుందో కూడా తెలియజేయాలని చెప్పింది. అటెండేన్స్ తక్కువ ఉంటే రిజిస్టర్డ్ ఇమెయిల్ లేదా పోస్ట్ ద్వారా తల్లిదండ్రులను హెచ్చరించాలని స్కూల్స్ కి తెలిపింది. అలాగే జనవరి 1 నుండి అటెండేన్స్ లెక్కిస్తారు, అన్ని స్కూల్స్ ఇంకా కాలేజెస్ జనవరి 7లోపు అటెండేన్స్ తక్కువ ఉన్న కేసులను బోర్డుకు సమర్పించాలి. CBSE అనుబంధ స్కూల్స్ పై కూడా చెకింగులు చేసేందుకు కూడా బోర్డు అధికారం ఇచ్చింది. అటెండేన్స్ రికార్డులు టైంకి పూర్తి చేయలేదని తేలితే బోర్డు స్కూల్స్ అనుబంధాన్ని రద్దు లేదా విద్యార్థులను అనర్హులుగా ప్రకటించడం వంటి కఠినమైన చర్యలు తీసుకోవచ్చు.

# 665 పేజీల కాళేశ్వరం నివేదిక ప్రతులను మాకు అందజేయాలి

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్ నేతలతో పాటు హరీశ్ రావు సీఎస్ ను కలిశారు. మాజీ సీఎం కేసీఆర్ తరఫున, స్వయంగా తన తరఫున రెండు వినతిపత్రాలు సీఎస్ కు అందజేశారు. కాళేశ్వరం కమిషన్ తమను విచారించిన నేపథ్యంలో పూర్తి వివరాలు తెలియజేయాలని హరీశ్ రావు కోరారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులోని మ్నుడు బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇటీవలే నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదకను గత సోమవారం రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. ఈ నివేదికను అసెంబ్లీలో చర్చకు పెడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఈ నేపథ్యంలో తాజాగా కమిషన్ రిపోర్టును తమకు ఇవ్వాలని హరీశ్ రావు కోరడం ఆసక్తిగా మారింది.


# 48 గంటల్లో క్షమాపణ చెప్పాలి

48 గంటల్లో క్షమాపణ చెప్పాలని బండి సంజయ్‌ని డిమాండ్ చేశారు. లేకపోతే లీగల్ నోటీసులు పంపిస్తా అని హెచ్చరించారు. బండి సంజయ్ నిర్లక్ష్యంతో చేసిన వ్యాఖ్యలు ఈసారి హద్దుమీరాయి అని పేర్కొన్నారు. రాజకీయ ఉనికి కోసం ఇంకెన్నాళ్లు ఇలా రోడ్లపై చౌకబారు విమర్శలు చేస్తారని సీరియస్ అయ్యారు. ఇంటెలిజెన్స్ విభాగంపై బండి సంజయ్‌కు కనీస పరిజ్ఞానం లేదని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎలా కొనసాగుతున్నారో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బాధ్యత కలిగిన కేంద్ర మంత్రిగా పనిచేయడం అంటే ఢిల్లీ బాసుల చెప్పులు మూసినంత ఈజీ కాదని బండి సంజయ్‌కి ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. కేవలం తనకు రాజకీయ ప్రాధాన్యత దక్కకపోవడంతోనే, కేవలం వార్తల్లో నిలవాలని తనకు అలవాటైన చౌకబారు వీధి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. ఇంటెలిజెన్స్ విభాగం ఏం చేస్తుందో ఎలా పని చేస్తుందో కూడా బండి సంజయ్‌కి అవగాహన లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలు అన్నీ నిరూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.





# హైదరాబాద్లోనే ఉన్నాం.. సాయంత్రంలోగా చంపేస్తాం..



హైదరాబాద్, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపులు ఆగడం లేదు. గతంలో ఆయనకు పోన్ చేసి చంపేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరించిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు ప్రభుత్వం భద్రతాను పెంచడంతో పాటు అవసరమైన రక్షణ ఇచ్చింది. అయితే ఈ క్రమంలోనే మరోసారి రఘునందన్రావుకు దుండగులు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్లోనే ఉన్నామని, సాయంత్రం లోగా చంపేస్తామని హెచ్చరించారు. కాగా రఘునందన్ రావుకు ఇలా బెదిరింపు ఫోన్ కాల్ రావడం ఇది ఆరోసారి. తాజాగా 9404348431 నెంబర్ నుంచి ఫోన్ వచ్చినట్లు పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేసి చంపేస్తాం అని చెప్పడంతో పాటు ఎవరు కాపాడుతారో చూద్దామంటూ వార్నింగ్ ఇచ్చారు. ఇలా రఘునందన్ రావుకు .. ఇవాళ కూడా బెదిరింపు కాల్ రావడంతో బీజేపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రఘునందన్ రావు మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలోనూ రఘునందన్ రావుకు పోన్ చేసిన దుండగులు ఛత్తీస్ గఢ్లో 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టుల పేరుతో హెచ్చరించారు. గతంలోనూ హైదరాబాద్లోనే మా టీమ్ ఉందని మరికాసేపట్లోనే నిన్ను చంపేస్తాం అంటూ పలుమార్లు రెండు వేర్వేరు నంబర్ల నుంచి అగంతకులు కాల్స్ చేసి బెదిరించారు. అయితే రఘునందన్ రావుకు అందులోనూ బీజేపీ పార్టీ నాయకుడికి గత కొన్ని రోజులుగా బెదిరింపు కాల్స్ రావడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన కోసం కావాలనే అగంతకులు కాల్ చేస్తున్నారా? లేదంటే నిజంగానే ఆయన కోసం అగంతకులు ఏదైనా ప్లాన్చేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే రఘునందన్రావుకు కాల్స్ చేసేది తీవ్రవాదులా? ఇంకా ఎవరైనానా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# రాఖీ సందర్బంగా ప్రత్యేక విజ్ఞప్తి



మొదటి పేజీ తరువాయి

ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయబోతున్నామని, ఈ విషయాన్ని రాఖీ కట్టే సమయంలో తమ అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు తెలియజేయాలని సూచించారు. 1-19 ఏళ్ల వయసున్న పిల్లలందరికీ ఈ మాత్రలు వేయించాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్త హీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడుతాయని మంత్రి వివరించారు. 1-19 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్ర (ఆల్బెండజోల్) వేసుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజలకు మంత్రి దామోదర రాజనర్సింహ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ఆడపడుచులు వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు చేసుకుంరు. రించుకుంది. పలు ఆలయాల్లో అమ్మవార్లను కరెన్సీ నోట్లు, పూలతో విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతంలో పూజ పూర్తైన తర్వాత ముత్తైదువలకు ఇచ్చే వాయనం చాలా ముఖ్యమైనది. ఇంటికి పిలిచిన ముత్తైదువులను కుంకుమ బొట్టు పెట్టి, పాదాలకు పసుపు రాయాలి. వాయనంలో జాకెట్ ముక్క పెట్టి రెండు తమలపాకులో పసుపు, కుంకుమ, 2 వక్కలు, గాజులు, రెండు పండ్లు, పూలు, పసుపు కొమ్ము, రూపాయి నాణెం, నానబెట్టిన శనగలు పెట్టి ఇవ్వాలి. వీటిని ముత్తైదువుకు అందిస్తూ ఇస్తినమ్మా వాయనం అంటే.. వారు పుచ్చికుంటినమ్మా వాయనం అంటారు. శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ఆడపడుచులు వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు చేసుకుంరు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పలు ఆలయాల్లో అమ్మవార్లను కరెన్సీ నోట్లు, పూలతో విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

# రాఖీ స్పెషల్ పేరుతో బస్సు సర్వీసులు

హైదరాబాద్, ఆగష్టు 08 (తీన్మార్ న్యూస్): రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. పలు బస్ స్టాండ్లలో రద్దీని గమనించి రాఖీ స్పెషల్ పేరుతో బస్సు సర్వీసులను అందిస్తోంది. అంతేకాదు పలు రూట్లలో సర్వీసులను సైతం పెంచింది. శనివారం రాఖీ పండుగ ఉన్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని అన్ని బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా సికింద్రాబాద్, జేబీఎస్, ఎంజీబీఎస్ రూట్లలో బస్సుల కోసం ప్రయాణికులకు పడిగాపులు గాస్తున్నారు. ఈ నేపథ్యంలో రాఖీ స్పెషల్ బస్సులు పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు గతేడాది రాఖీ పండుగ సందర్భంగా రికార్డు స్థాయిలో ఆర్టీసీకి లభాలు వచ్చాయి. దాదాపు 63 లక్షల మంది వరకు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చినట్లు సంస్థ అధికారికంగా ప్రకటించింది. రాఖీ పండుగ రోజున రికార్డు స్థాయిలో రూ. 32 కోట్ల వరకు ఆదాయం వచ్చిందన్నారు. అందులో మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 17 కోట్లు, నగదు చెల్లింపు టికెట్ల ద్వారా రూ. 15 కోట్ల వరకు వచ్చిందన్నారు. టీజీ ఆర్టీసీ చరిత్రలో ఇది ఆల్‌టైం రికార్డు అని సజ్జనార్ అన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, అధికారులను సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అభినందించారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## విద్యార్థులకు ఉద్బోధన చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): గురువారం కలెక్టర్ జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను విద్యాశాఖ అధికారి భోజన్న, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారస్వామి సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ ఈ సందర్భంగా 9, 10 తరగతిలో విద్యార్థులతో ముచ్చటించారు. వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ భవిష్యత్తులో ఏమి కావాలని అనుకుంటున్నారని ప్రశ్నిస్తూ వారి నుండి సమాధానాలు రాబట్టారు. ఎంచుకున్న స్థాయిని బట్టి ప్రణాళిక బద్ధంగా కృషి చేయవలసి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ డిగ్రీ తప్పనిసరిగా పాస్ కావాలన్నారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా, భోజనం ఎలా ఉంటున్నది? ఈరోజు ఏమేం పెట్టారు? అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫాంల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవాలని క్రమశిక్షణతో ఎదగాలన్నారు. భవిష్యత్తులో ఏమి కాదలుచుకున్నారో ఇప్పటినుండి ప్రణాళికగా ఎంచుకొని లక్ష్యం సాధించేందుకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. కలెక్టర్ వెంట మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



జనగామ జిల్లా, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): మాసవారి తనిఖీ ల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. ముందుగా భద్రతను పరిశీలిస్తూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. రిజిస్టర్లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డిఓ గోపి రామ్, తాసిల్దార్ హుస్సేన్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి శ్రీకాంత్, ఎలక్షన్ సిబ్బంది, భద్రత సిబ్బంది ఉన్నారు.

# ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

## వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి

## ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు

# ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు






గోవిందరావుపేట, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రం మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన వాసం ప్రశాంత్, మాడె శోభారాణి,సురబాక సరోజన, గట్టి సౌందర్య,దండుగుల లింగమ్మ, కోయడ సుజాత గార్ల ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమలు ఏర్పాటు చేయగా.ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయ కొట్టి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బర్ల సమ్మిరెడ్డి,ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, యూత్ నాయకులు వాసం శ్రవణ్, రసుపుత్ గిరి, నద్దునూరి రతన్, బాబర్, నాయకులు మెట్టు కొమరయ్య, మాడె నాగేశ్వరావు, వాసం పాపయ్య,సారయ్య, గట్టి నరేష్, తండా రవి మరియు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

## వివిధ దశల్లో మూడు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

## పట్టణాల్లోని స్లమ్స్ లోను ఇండ్లు కట్టించే యోచనలో ప్రభుత్వం

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హనుమకొండ జిల్లా, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులను పలువురు లబ్ధిదారులు నూతన వస్త్రాలను బహూకరించారు. నిరుపేదలమైన తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, 2బిహెచ్ కె ఇండ్ల పంపిణీ కార్యక్రమం హనుమకొండలోని కాళోజీ కళా క్షేత్రంలోని ఆడిటోరియంలో నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేయగా, మంత్రి శ్రీనివాస్ రెడ్డి కంప్యూటర్ బటన్ ఆన్ చేసి ర్యాండమైజ్ లో లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సినంత ఖర్చు చేసి పేదల కల, ఆశను నెరవేర్చలేదన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన వద్దకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కలిసి ఇండ్ల పంపిణీ గురించి ప్రస్తావించారని అన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు. పేదవారి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. కట్టిన ఆరు సంవత్సరాలైన గత పాలకులు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రైమ్ ల్యాండ్ అని, జీవనోపాదికి అన్ని ఆ ప్రాంతంలో ఉన్నాయన్నారు.

ఇంకా అర్హులైన పేదవారికి స్లం ఏరియాలో ఉంటున్న వారికి కూడా కేటాయిస్తామని, అలాంటి వారి జాబితాను కలెక్టర్ రూపొందిస్తే అదనంగా ఇండ్లను కేటాయిస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. హన్మకొండ లో ఈ రోజు ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఈ పథకంలో భాగమేనని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని అన్నారు. పేదల సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. పాత రేషన్ కార్డులలో బిడ్డల పేర్లు, కోడళ్ళ పేర్లు నమోదు చేయలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. కానీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు17 లక్షల మంది పాత కార్డులలో కొత్తగా రేషన్ కార్డులలో చేర్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ


ప్రభుత్వానిదని అన్నారు. ప్రభుత్వం వరి పంట వేసిన ప్రతి రైతుకు మద్దతుగా నిలుస్తూ సన్నధాన్యానికి రూ. 500 రూపాయల బోనస్ ను అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయలను జమ చేసిందన్నారు. పదేళ్ల వరకూ రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తరువాత రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, ఇతర జిల్లాల్లోని స్లమ్ ఏరియాలలో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పండగ వాతావరణంలో ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేసుకోవడం ఎమ్మెల్యే గా తనకెంతో సంతృప్తిగా ఉందన్నారు. దాదాపుగా అరవై లక్షల వ్యయమైన ఇండ్లను నిరుపేదలకు కేటాయించడం జరిగిందన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. గుడిసెలు వేసుకున్న అందరికి ఇండ్లను కేటాయించామని, ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే వారికి తప్పనిసరిగా న్యూశాయంపేటలో కేటాయిస్తామన్నారు. ఇంకా చాలామంది నిరుపేదలున్నారని, శాయంపేట, తదితర ప్రాంతంలో ప్రభుత్వ భూములు గుర్తించి అక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేవిధంగా కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. ఇండ్లలో తాగునీరు, విద్యుత్, తదితర సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగరాభివృద్ధికి ఇది ఒక మైలురాయని అన్నారు. నిరుపేదల కు సొంతిల్లు ఒక కల, ఆ కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ని 18 నెలల్లో చేసి చూపించారని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని అభివృద్ధి కి ఎమ్మెల్యేలు గా కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ అభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఇటీవల దిల్లీ కి వెళ్ళినప్పుడు కూడా వరంగల్ ఎయిర్పోర్ట్, తదితర అభివృద్ధి కి కావాల్సిన నిధులు కు కేంద్ర మంత్రులను కలిసినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ఇండ్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. పేదలు ఎన్నో ఏండ్లుగా ఆశతో ఎదురుచూస్తున్న కల నెరవేరిందన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు కావాలనే నిందలు వేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పేర్కొన్నారు. ఇండ్లు పొందిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా కేటాయింపు జరిగిందన్నారు. గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇండ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. 592 చదరపు అడుగుల విస్తీర్ణంలో 592 ఇండ్లను నిర్మించినట్లు తెలిపారు. అత్యంత విలువైన స్థలంలో ఇండ్లను నిర్మించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇతర సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూరిబా బాలికల హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



శాయంపేట, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలంలోని కస్తూరిబా బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి భోజనం, వసతి, విద్యా ప్రమాణాలు,బోధన గుణ నిల్వ వంటి అంశాలపై ప్రతి తరగతి గదులు, కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్స్ తిరుగుతు విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. విద్యార్థుల మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని,విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని,పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పాఠశాలలో కొరతలున్న వసతులు, మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం హాస్టల్ విద్యార్థినులు ఎమ్మెల్యేకి రాఖీ కట్టారు. ఎమ్మెల్యే విద్యార్థులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట హాస్టల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



# మైనారిటీ స్కూల్, కాలేజ్ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ మైనారిటీ స్కూల్ లో విద్యార్థులు వివిధ కారణాల చేత తరగతుల కు గైర్హాజరి అయ్యారు. విద్యార్థులు తరగతులకు గైర్హాజరి కాకుండా చూడాల్సిన బాధ్యత టీచర్స్ తో పాటు ,తల్లి తండ్రులకు కూడా ఉంది. ప్రతి రోజు క్లాసులకు వెళ్ళే విధంగా విద్యార్థుల తల్లి తండ్రులు ప్రోత్సహించాలి. మరి స్కూల్ ప్రాంగణాన్ని చూస్తా ఉంటే చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది ఇక్కడ విద్యార్థులకు బిల్డింగు ఎవరైతే క్లాసులు పూర్తయిన తర్వాత వచ్చే రూములలో గాలి లేదు వెలుతురు లేదు సరైనటువంటి ఎన్విరాన్మెంట్ లేదు పిల్లలు కూడా గతంలో బెడ్స్ అన్ని డిస్మెంటల్ చేసి ఒక్క రూమ్లో వేశారు. బెడ్స్ ఎందుకు ఉపయోగించడం లేదు అంటే గదుల్లో సీలింగ్ హైట్ తక్కువ గా ఉంది కాబట్టి బెడ్స్ సీలింగ్ కి తగులున్నది అని చెపుతున్నారు. బెడ్స్ ఉండి కూడా విద్యార్థులు కింద పడుకోవడం దురదృష్టకరం. మరి స్కూల్ ప్రాంగణం అంత పిచ్చి చెట్ల తోటి నిండిపోయి ఉన్నది. డ్రైన్ వాటర్ అంత ఒక్క దగ్గర జమవుతుంది, దోమలు పెరిగే అవకాశం ఉంది,విద్యార్థులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. మరి ఇంత పెద్ద రెసిడెన్షియల్ స్కూల్ పెట్టినప్పుడు ఇక్కడ చదువుకునే విద్యార్థులకు విద్యతో పాటు పరిసర ప్రాంతాలు కూడా సరిగా ఉండాలి, ఎడ్యుకేషన్ బాగుండాలి, ఫుడ్ బాగుండాలి. విద్యార్థులకు ఒక్క కాన్ఫిడెన్స్ నింపాలి కానీ ఈ రోజు ఆ పరిస్థితి కనపడటం లేదు. సింగరేణి బిల్డింగ్ తీసుకొని ఇక్కడ స్కూల్ పెట్టారు. చాలా గదుల్లో లైటింగ్ మరియు వసతులు సరిగా లేవు. మరి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్కూల్ ప్రాంగాణం మరియు వసతి గృహంలో వెలుతురు తక్కువగా ఉంది వీటి అన్నింటిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు. వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, సింగరేణి కార్మికులు, గండ్ర యువసేన నాయకులు, BRSV నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించొద్దు

**డిమాండ్కు అనుగుణంగా నిలువలు ఉన్నాయి**

**విద్యార్థిని, విద్యార్థుల యొక్క మేదస్సును వెలికి తీయాలి**

**ఫర్టిలైజర్ షాప్, కేజీబీవీ, ఎంపీడీవోల్లో ఇంచార్జ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**



మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఇన్చార్జి కలెక్టర్ గంగారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో అకస్మికంగా తనిఖీ చేశారు. డిమాండ్కు అనుగుణంగా ఉన్న నిలువలను పరిశీలించారు. స్టాక్ వివరాలను, ఆన్లైన్ తదితర వివరాలను డీలర్లు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజన్కు అనుగుణంగా జిల్లాలో తగినన్ని ఎరువులు విత్తనాలు ఉన్నాయని కొంతమంది కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులతో స్వయంగా మాట్లాడుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందించారు రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లాలో ముందస్తుగా ఎరువులు విత్తనాలు యూరియా డిఏపి తదితర ఫర్టిలైజర్స్ లో వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందని తెలిపారు. కల్తీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన, ప్రభుత్వం సూచించిన ప్రకారం సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్రమం తప్పకుండా సంబంధిత అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచే విధంగా వారి మేధస్సును వెలికి తీయాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం కల్పించినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యా బోధనలను కొనసాగించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం కల్పించిన బైక్ మెలో ప్రకారం పక్కాగా నాణ్యత ప్రమాణాలతో బ్రేక్ఫాస్ట్ మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని ఆదేశించారు,



పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ సానిటేషన్ నిర్వహించాలని, మరుగుదొడ్లను తరగతి గదులను డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు,

పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు,

ప్రత్యేక అధికారులు వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహంలోని డైనింగ్ హాల్ క్లాస్ రూమ్ టాయిలెట్స్ స్టోర్ గది పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ సంబంధిత పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలకు అందించే సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంగారం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ గా ఎంపిక అయినందున ఉత్తమ ఫలితాలు అందుకోవడం జరిగిందని అందుకు అనుగుణంగా మండల స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అజ్మీర్ శ్రీనివాస రావు ,ఎంపీడీవో మునవర్ బిగ్, తదితరులు ఉన్నారు.

## ఎస్సై అనంతగిరి మధుకి రాఖీ కట్టి చిన్నారులు






కమలాపూర్, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): జులై 9న రాఖీ పండుగను పురస్కరించుకొని కమలాపూర్ పోలీస్ స్టేషన్లో హృదయమైన దృశ్యం చోటుచేసుకుంది. స్థానిక పాఠశాల విద్యార్థులు ఎస్సై అనంతగిరి మధుకి రాఖీ కట్టి ఆయనపై సోదర బావాని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సీఐ సూచనలతో ఎస్సై మధు విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు బహుమతిగా అందచేస్తూ చదువులో మంచిగా రానిస్తూ మంచి పౌరులుగా దేశానికి సేవ చేసి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటీఐ కళాశాలల్లో 28 వరకు స్పాట్ ప్రవేశాలు

మహబూబాబాద్ ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు, కొత్తగా ఏర్పడిన అడ్వాన్స్ టెక్నా లజీ సెంటర్ (ఏటీసీ)ల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు ఈనెల 28 వరకు స్పాట్ ప్ర వేశాలు కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు స్పాట్ లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్ %ష్ట్రజూం.//ఊఱ్.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీజ.అఅ% లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ లకు ఈనెల 28 వరకు ప్రతీ రోజు ఉదయం 9గంటల నుంచి 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. 1 ఆగస్టు, 2025 వరకు విద్యా ర్థులకు 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు సంబంధిత అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. సీట్ల భర్తీ ప్రక్రియ మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించబడునని తెలిపారు. మొదటి, రెండో దపాలలో దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందని అభ్యర్థులందరు నేరుగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశానికి హాజరుకావచ్చన్నారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న, వారందరూ వెరిఫికేషన్ అయిన కాకున్నా కూడా అడ్మిషన్ కు అర్హులని అన్నారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరా లకు సెల్ నెంబర్ : 7731971811, 9491192795 ను సంప్ర దించాలన్నారు.

## మల్లంపల్లి బ్రిడ్జి కూలిపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**



ములుగు ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, పనులలో నాణ్యతా లోపం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే మల్లంపల్లి దగ్గరలోని కెనాల్ పై పాత బ్రిడ్జి కూలిపోవడానికి ప్రధాన కారణం అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. 163 జాతీయ రహదారిపై మల్లంపల్లి సమీపంలోని కెనాల్పై ఉన్న పాత బ్రిడ్జి గురువారం సాయంత్రం వేళలో కూలిపోయింది. పక్కనే నూతన బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం జరిగిన లోతైన తవ్వకాల కారణంగా పాత బ్రిడ్జి బలహీనపడి కూలినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి కూలిపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. ఈ ఘటనపై సంబంధిత శాఖలు తక్షణమే దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.

## ఉజ్వల యోజన లబ్ధిదారులకు కేంద్రం గుడ్ న్యూస్

**గ్యాస్ రాయితీ 2025-26 సం వరకు కొనసాగింపు**




న్యూ ఢిల్లీ, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ పథకం లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ 2025-26 ఆర్థిక సంవత్సరం కూడా కొనసాగించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. శుక్రవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సెంట్రల్ కేబినెట్ సమావేశం అయింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు కేబినెట్ వివరాలను మంత్రి అశ్వినీ కుమార్ వైష్ణవ్ మీడియాకు వివరించారు. ఉజ్వల్ పథకం కొనసాగింపు కోసం రూ.12,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయంతో దేశ వ్యాప్తంగా 10.33 కోట్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. ఉజ్వల్ పథకం కింద 14.2 కిలోల సిలిండర్ పై రూ. 300 రాయితీ ఏటా 9 సిలిండర్లకు వర్తింప చేస్తోంది.

**ఎంఈఆర్ఐటీఈ పథకానికి రూ.4,200 కోట్లు:**

సాంకేతిక విద్యా అభివృద్ధి కోసం మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇంప్రూవ్మెంట్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎంఈఆర్ఐటీఈ) పథకానికి మొత్తం రూ.4,200 కోట్లు కేటాయింస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని అశ్వినీకుమార్ వైష్ణవ్ వెల్లడించారు. 275 సాంకేతిక విద్యా సంస్థల్లో దీనిని అమలు చేయనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల పెంపు ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా వేస్తున్నారు. అసోం, త్రిపుర రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద రూ. 4250 కోట్లు కేటాయింపునకు కేంబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. మౌలిక సదుపాయాలు, జీవనోపాధి ప్రాజెక్టుల అభివృద్ధి ఈ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఫలితంగా ఆదాయ ఉత్పత్తి జరుగుతుందని మంత్రి తెలిపారు. తమిళనాడులోని మరక్కనం నుండి పుదుచ్చేరి వరకు నాలుగు లేన్ల హైవేలను నిర్మించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వైష్ణవ్ తెలిపారు. ఈ ప్రాజెక్టును మొత్తం 2,157 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత కారిడార్లోని రద్దీని తగ్గిస్తుందని, చెన్నై, పుదుచ్చేరి విలుప్పురం, నాగపట్నం వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల మొబిలిటీ అవసరాలను తీరుస్తుందన్నారు.

## ఫిల్మ్ ఛాంబర్ అనుమతి లేకుండా షూటింగ్‌లు చేయవద్దు




**24 క్రాఫ్ట్ యూనియన్ నేతలు బంద్ కు పిలుపు**

**చర్చల అనంతరం ఫిల్మ్ ఛాంబర్ సంచలన ఆదేశాలు**

హైదరాబాద్, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): కార్మికులు వేతనాల పెంపు డిమాండ్‌తో షూటింగ్‌ల బంద్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమ్మె పై నిర్మాతలు, యూనియన్లు, కలిసి చర్చలు జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా 24 క్రాఫ్ట్ యూనియన్ నేతలు బంద్ కు పిలుపునిచ్చారు.

దీంతో శుక్రవారం చర్చల అనంతరం ఫిల్మ్ ఛాంబర్ సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఛాంబర్ నుంచి అనుమతి లేకుండా షూటింగ్‌లు చేయవద్దని ఆదేశించింది. అవుట్ డోర్ యూనిట్లు, స్టూడియోలలో షూటింగ్‌లకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నారు. చాంబర్ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ హెచ్చరికలు జారీ చేశారు.

## హెల్మెట్ ధరించిన మహిళలకు శారీ గిఫ్ట్

**గోదావరిఖనిలో ట్రాఫిక్ పోలీసుల వినూత్న కార్యక్రమం**

**హెల్మెట్ ధరించడాన్ని ప్రోత్సహించేందుకు నిర్ణయం**



గోదావరిఖని, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): గోదావరిఖనిలో ట్రాఫిక్ నిబంధనల్లో భాగంగా హెల్మెట్ ధరించి స్కూటీలు నడుపుతున్న మహిళలను ప్రోత్సహించేందుకు రామగుండం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమం మొదలుపెట్టారు. హెల్మెట్ ధరించి బండి నడుపుతున్న లేడీస్‌కు చీరలను గిఫ్ట్‌గా ఇస్తున్నారు. టౌన్‌లోని టీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలుచేశారు. ప్రజల్లో మార్పు రావడం కోసమే హెల్మెట్ ధరించిన మహిళలకు గిఫ్ట్‌లు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు, ఎస్ఐ జి.హరిశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 08 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు వచ్చే అతిథులు కోర్చోడానికి వీలుగా షామియాన, కుర్చీలు, బారికేడింగ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారిగా స్టాల్స్ ఏర్పాటు చేయుటకు డిఆర్డీఓ కు ఈ నెల 11వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు.

# ఫ్రెంచ్ ఫ్రైస్‌తో మధుమేహం ముప్పు!

**వారానికి మూడు సార్లు తింటే వ్యాధి బారిన పడే ప్రమాదం 20 శాతం ఎక్కువ**

వారానికి మూడు సార్లు బంగాళాదుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం 20% పెరుగుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. అయితే ఉడికించిన లేదా కాల్చిన బంగాళాదుంపలతో అంత ప్రమాదం ఉండదని బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం పేర్కొంది. హార్వర్డ్, కేంబ్రిడ్జి యూనివర్సిటీల పరిశోధకులు ప్రారంభంలో మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ లేని దాదాపు 2 లక్షల మంది నుంచి 40 ఏళ్లపాటు సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ క్రమంలో 40 ఏళ్ల తర్వాత వారిలో 22,300 మంది డయాబెటిస్ బారినపడినట్టు గుర్తించారు.వారానికి మూడుసార్లు ఫ్రెంచ్ ఫ్రైస్ తీసుకున్న వారిలో మధుమేహం ప్రమాదం 20% పెరిగిందని గుర్తించినట్టు వెల్లడించారు. అయితే కాల్చిన లేదా ఉడికించిన బంగాళాదుంపలు తీసుకున్న వారికి ఎలాంటి సమస్యా ఎదురు కాలేదని పేర్కొన్నారు. బంగాళాదుంపల స్థానంలో తృణధాన్యాలను ఆహారంగా ఇచ్చినప్పుడు మధుమేహం వచ్చే ప్రమాదం తగ్గినట్టు కనుగొన్నారు. కానీ.. బంగాళాదుంపలకు బదులుగా అన్నం తీసుకున్నవారిలో మధుమేహం ప్రమాదం పెరిగినట్టు గుర్తించారు.





# మీరు రోజూ వాడే తెల్ల ఉప్పుకు బదులుగా ఈ ఉప్పును వాడండి..

## ఎన్నో లాభాలు కలుగుతాయి..!

రోజూ మనం తయారు చేసే వంటల్లో లేదా కూరల్లో కచ్చితంగా ఉప్పు ఉండాల్సిందే. ఉప్పు లేకుండా ఏ వంటకమూ పూర్తి కాదు. ఉప్పు వంటకాలకు రుచిని అందిస్తుంది. అయితే ఉప్పును రోజూ మోతాదుకు మించి మాత్రమే తినాలి. అధికంగా తింటే అనేక దుష్పరిణామాలు కలుగుతాయి. కిడ్నీలపై భారం పడుతుంది. రక్త నాళాలపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో హైబీపీ వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. కనుక ఉప్పును మోతాదులోనే తినాల్సి ఉంటుంది. అయితే సాధారణ ఉప్పుకు బదులుగా మీరు వంటల్లో రాక్ సాల్ట్‌ను ఉపయోగించడం అలవాటు చేసుకోండి. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలగడమే కాదు, మన శరీరానికి కావల్సిన పలు మినరల్స్ కూడా లభిస్తాయి. రాక్ సాల్ట్‌నే హిమాలయన్ సాల్ట్ అని, సైంధవ లవణం అని భిన్న రకాలుగా పిలుస్తారు. దీన్ని రోజు వారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి.

**మినరల్స్ అధికం..**

తెలుపు రంగు ఉప్పులో సోడియం అధికంగా ఉంటుంది. కానీ రాక్ సాల్ట్‌లో అనేక మినరల్స్ ఉంటాయి. పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్ ఉ ంటాయి. ఇవి మన శరీరంలో అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వర్తించబడేందుకు దోహదం చేస్తాయి. సాధారణ ఉప్పుకు బదులుగా రాక్ సాల్ట్‌ను తింటే ఆరోగ్యంపై ఎలాంటి దుష్ప్రభావం పడదు. రోగాలు రాకుండా నివారించవచ్చు. ఆయుర్వేద చెబుతున్న ప్రకారం రాక్ సాల్ట్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉ ంటుంది. జీర్ణశక్తి మెరుగు పడుతుంది. రాక్ సాల్ట్‌ను తీసుకోవడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. పొట్టలో హైడ్రో క్లోరిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఉ ండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**కండరాల నొప్పులకు..**

రాక్ సాల్ట్‌లో పొటాషియం, మెగ్నిషియం వంటి మినరల్స్ అధికంగా ఉన్న కారణంగా ఇవి ఎలక్ట్రోలైట్స్ మాదిరిగా పనిచేస్తాయి. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉ ంచుతాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా చూస్తాయి. చెమట అధికంగా ఉత్పత్తి అవకుండా ఉంటుంది. శరీరం చెమట వాసన రాకుండా చూసుకోవచ్చు. కండరాల నొప్పులు తగ్గిపోతాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉ ంటాయి. శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యానికి కూడా రాక్ సాల్ట్ మేలు చేస్తుంది. గోరు వెచ్చని నీటిలో రాక్ సాల్ట్‌ను కలిపి ఆ నీళ్లను గొంతులో పోసి పుక్కిలిస్తుంటే గొంతులో గరగర, మంట, నొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి. ముక్కు దిబ్బడ నుంచి ఉ పశమనం లభిస్తుంది. దగ్గు, జలుబు తగ్గిపోతాయి. శ్వాసనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. అలర్జీల నుంచి సైతం బయట పడవచ్చు.

**చర్మ సంరక్షణకు..**

రాక్ సాల్ట్‌లో మినరల్స్ అధికంగా ఉన్న కారణంగా దీన్ని నీటితో కలిపి పేస్ట్‌లా చేసి చర్మానికి నేరుగా అప్లై చేయవచ్చు. దీంతో చర్మంపై ఉండే మృత కణాలు తొలగిపోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. స్నానం చేసే నీటిలోనూ రాక్ సాల్ట్‌ను కలిపి స్నానం చేయవచ్చు. దీంతోనూ చర్మంలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రాక్ సాల్ట్‌లో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి మొటిమలను, గజ్జి, తామర వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. కనుక రాక్ సాల్ట్‌ను తరచూ ఉపయోగించవచ్చు. అయితే ప్రాసెస్ చేయబడిన రాక్ సాల్ట్‌లో మినరల్స్ తక్కువగా ఉంటాయి. కనుక సహజసిద్ధమైన రాక్ సాల్ట్ వాడితే మంచిది. సాధారణ తెల్ల ఉప్పు, రాక్ సాల్ట్‌లలో సోడియం అధికంగానే ఉంటుంది. కనుక రాక్ సాల్ట్‌ను అయినా సరే తక్కువగానే ఉపయోగించాలి. కాకపోతే ఇతర మినరల్స్ తెలుపు రంగు ఉప్పులో కన్నా రాక్ సాల్ట్‌లో ఎక్కువగా ఉంటాయి కనుక మన ఆరోగ్యానికి తెల్ల ఉప్పు కన్నా రాక్ సాల్ట్ ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి రోజువారి ఆహారంలో రాక్ సాల్ట్‌ను వాడాల్సి ఉంటుంది.

# ఈ గింజల గురించి మీకు తెలుసా..?

**రోజూ తింటే అనేక లాభాలను అందిస్తాయి..!**



ప్రస్తుతం చాలా మంది ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకుంటున్నారు. పోషకాలు కలిగిన ఆహారాలను తింటున్నారు. అయితే వాస్తవానికి మనం తింటున్న పోషకాహారాలు కొన్నే. ఇంకా మనకు తెలియని ఎన్నో పోషకాహారాలు ఉన్నాయి. వాటిల్లో తోటకూర గింజలు కూడా ఒకటి. వీటినే అమరాంథ్ గింజలు లేదా రాజ్ గిరా విత్తనాలు అని కూడా పిలుస్తారు. ఈ గింజల గురించి చాలా మందికి తెలియదు. కానీ ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తరచూ ఈ గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. మధ్య, దక్షిణ అమెరికాలలో కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ గింజలను ఆహారంలో భాగంగా ఉపయోగిస్తున్నారు. ఇవి మన ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. పలు వ్యాధులు నయం అయ్యేలా చేస్తాయి. ఈ గింజలను రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**నాన్ వెజ్ తినలేకపోతే..**

తోటకూర గింజలను తరచూ తినడం వల్ల వృక్ష సంబంధమైన ప్రోటీన్లు లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లను పొందవచ్చు. ఈ గింజల్లో అనేక రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. లైసీన్ అనే అమైనో యాసిడ్ ఈ గింజల్లో అధికంగా ఉంటుంది. ఇది కండరాలకు శక్తిని అందిస్తుంది. కండరాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. బద్ధకం పోతుంది. శాకాహారులకు కావల్సిన ప్రోటీన్లను ఈ గింజల ద్వారా పొందవచ్చు. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరుస్తుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. ఈ గింజలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక తోటకూర గింజలను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు.

**మెదడు పనితీరుకు..**

ఈ గింజల్లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. దీంతో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. చురుగ్గా ఆలోచిస్తారు. అలాగే శరీర మెటబాలిజం కూడా మెరుగు పడుతుంది. ఈ గింజల్లో ఉండే మెగ్నిషియం శరీరంలో నాడుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ గింజలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. తోటకూర గింజల్లో ఫాస్ఫరస్ సైతం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ గింజల్లో అధికంగా ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

తోటకూర గింజల్లో అధికంగా ఉండే క్యాల్షియం ఎముకలను దృఢంగా మారుస్తుంది. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ గింజలను రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. గ్లూటెన్ అలర్జీ ఉన్నవారు కూడా ఈ గింజలను తినవచ్చు. దీంతో ఎలాంటి అలర్జీలు రావు. ఈ గింజల్లో ఫినోలిక్ సమ్మేళనాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ గింజలను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా తోటకూర గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# మలబద్ధకం సమస్యా?

## పెరుగుతో ఈ పదార్థాలను కలిపి తినండి..!

ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకంతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఈ సమస్య గురించి ఎవరికైనా చెప్పుకోవాలన్నా సిగ్గుపడతారు. ఒక వ్యక్తికి మలబద్ధకం ఉన్నప్పుడు అతడి దృష్టి నిరంతరం కడుపుపై ఉంటుంది. ఇది రోజువారీ పనులలో ఇబ్బందిని కలిగిస్తుంది. చాలా బాధాకరంగా ఉంటుంది. మలబద్ధకం వల్ల అపానవాయువు, నొప్పి, అసౌకర్యం కలుగుతుంది. అందుకే ఇలాంటి వ్యక్తులు ఏకాగ్రతతో పనిచేయలేరు. ఈ సమస్యతో బాధపడుతున్న వ్యక్తులు బాత్రూంకు వెళితే గంటల తరబడి కూర్చున్నా శరీరం తేలికగా అనిపించదు. తరచుగా కడుపు నొప్పి, గ్యాస్, తలనొప్పి వంటి సమస్యలు మొదలవుతాయి. అటువంటి పరిస్థితిలో, వారు కొన్ని మందుల సహాయం తీసుకోవడానికి ప్రయత్నిస్తారు.

కానీ, మీరు కొన్ని జాగ్రత్తలు తీసుకొని..ఈ ఇంటి నివారణలను పాటిస్తే మలబద్ధకం సమస్య నుండి బయటపడవచ్చు. ముఖ్యంగా, ఇంట్లో ఉండే కొన్ని ఆహార పదార్థాలు ఈ సమస్యను పూర్తిగా తొలగించగలవు. దీని కోసం, డైటీషియన్లు ఒక చిట్కాను సూచిస్తున్నారు. మీరు కొన్ని పద్ధతుల్లో పెరుగు సేవిస్తేఈ సమస్య నుండి బయటపడవచ్చు.

**పెరుగును ఇలా తినండి**

తక్కువ ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు తినడం, శారీరక శ్రమ లేకపోవడం, తరచుగా ప్రయాణాలు చేయడం, ఒత్తిడి, కొన్ని సమస్యలకు మందులు అధికంగా తీసుకోవడం, జీర్ణవ్యవస్థ సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, నాడీ సంబంధిత సమస్యల వల్ల మలబద్ధకం సంభవించవచ్చు. అటువంటి పరిస్థితిలో, ఈ సమస్యను తగ్గించుకోవడానికి, రోజుకు కచ్చితంగా 100 గ్రాముల తాజా పెరుగు తీసుకోవాలి. దానికి ఒక టీస్పూన్ అవిసె గింజలు లేదా అవిసె గింజల పొడి వేసి బాగా కలిపిన తర్వాత.. ఉదయం ఖాళీ కడుపుతో లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోండి. ఇది కొన్ని రోజుల్లో ఈ సమస్య నుంచి బయటపడటానికి మీకు సహాయపడుతుంది.

పెరుగు ఒక ప్రోబయోటిక్ ఆహారం. ఇందులో మన కడుపును ఆరోగ్యంగా ఉంచే బ్యాక్టీరియా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ, ప్రేగు కదలిక మెరుగుపడుతుంది. పెరుగులో కాల్షియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తాయి. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా చేస్తాయి. మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. దీనితో పాటు, ఇందులో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. వ్యాధులతో పోరాడుతుంది. ఇందులోని తక్కువ కేలరీలు శరీర బరువును నియంత్రణలో ఉంచుతాయి. పెరుగులో ప్రోటీన్ ఉంటుంది. ఇది బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

అవిసె గింజల్లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. అవి మలాన్ని మృదువుగా చేసి కడుపును శుభ్రపరుస్తాయి. వాటిలో ఉండే ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ కడుపు నిండుగా ఉంచడంలో, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, వాటిలో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లం గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. అవిసె గింజల వినియోగం చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజల వినియోగం కొన్ని రకాల క్యాన్సర్‌లను నివారించవచ్చు.

జీవనశైలిలో కింది మార్పులు చేసుకోవడం కూడా ముఖ్యం

పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, బీన్స్, పప్పుధాన్యాలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది.

రోజూ తగినంత నీరు తాగండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

ఒత్తిడిని నియంత్రించుకోవాలి.





# ఒక కొమ్మ పువ్వులు..
# ఒక గూటి దివ్వెలు

**ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్**

**అన్నా చెల్లెలు, అక్కాతమ్ముళ్లు జరుపుకునే ప్రత్యేక పండుగ నేడు రాఖీ పౌర్ణమి**





వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధన్..సోదరీ సోదరుల అనురాగం, ఆప్యాయత, అనుబంధాల ప్రతీక రక్షాబంధన్. పేగుతో పంచుకున్న అనుబంధాన్ని దారంతో ముడి వేసి తోబుట్టువుగా గుర్తుచెప్పే చిన్న దారానికే వెన్నెలా కరిగిపోయే అన్నదమ్ముల ఆప్యాయతను కలబోసుకున్న అపురూపమైన పండుగ రాఖీ పౌర్ణమి. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు సోదర సోదరీమణుల మధ్య ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయి. వీరి అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది రక్షాబంధన్, కుటుంబంలో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధం చాలా గొప్పది. పండు వెన్నెల చల్లదనంలా పదికాలాల పాటు నిలుస్తుంది. ఈ బంధం లో ఆనందమే కాకుండా కుటుంబ కీర్తి వంశ మర్యాదలు దాగి ఉంటాయి. సామాజిక క్షేమాభిలాష ఉంటుంది. పరస్పర స్నేహంతో సాగే సంస్కార సంపన్నత ఉంటుంది. సహృదయాల భావనలు ఉంటాయి. ఇవన్నీ కలిసి పోగులుగా కూర్చుకొని దీక్షగా కట్టుకునేదే రాఖీ పండుగ. సోమవారం రాఖీ పౌర్ణమి ఉండటంతో ఇప్పటికే గ్రామాల్లో పట్టణాల్లో సందడి నెలకొంది. మార్కెట్లో వివిధ రకాల రాఖీలతో విక్రయాలు ఊపందుకున్నాయి. 'రక్షా బంధన్'నే రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమి, జంద్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా రక్షా బంధన్ ను జరుపుకుంటారు. కొంత కాలం క్రితం వరకూ ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో ఈ పండుగను చాలా వైభవంగా జరుపుకునేవారు. ఇప్పుడు దేశమంతా జరుపుకుంటున్నారు. అన్నకుగాని తమ్మునికి కానీ ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ జీవితాంతం ఒకరికొకరు రక్షాగా ఉండాలనే సందేశాన్ని ఇస్తుంది ఈ పండుగ. సోదరి తన తోబుట్టువులు మహోన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.

## మహాలక్ష్మిగా భావించి..

ఆడపడుచులను తమ ఇంటి మహాలక్ష్మిగా, పరాశక్తి ప్రతీకకగా భావించే గొప్ప సంస్కృతి మనది. అక్కాచెల్లెళ్లకు అన్ని సమయాల్లో, కష్ట సుఖాల్లో అండగా ఉంటామని భరోసా కల్పించేందకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించేందుకు అన్నివర్గాల వారు సిద్ధమయ్యారు.

## మార్కెట్ లో సందడే.. సందడి..

రక్షాబంధన్ వేడుకల్లో కీలకమైన రాఖీలు వివిధ రకాల ఆకృతుల్లో దర్శనమిస్తున్నాయి. విరివిగా రాఖీల విక్రయ స్టాల్స్ జిల్లా వ్యాప్తంగా వెలిశాయి. రాఖీల అమ్మకాలు, కొనుగోళ్లతో మార్కెట్ కళకళ లాడింది. స్థానిక వ్యాపారులు గుజరాత్, మహా రాష్ట్ర, ఒడిశా హైదరాబాద్ ప్రాంతాల నుంచి వివిధ రకాల ఆకర్ష ణీయమైన రాఖీలను తీసుకువచ్చి హెూల్సేల్ ధర లకు అమ్మకాలు చేపడుతున్నారు. ఈ ఏడాది ఆకర్ష జీయ-ంమైన బాక్స్ రాఖీలు, రంగు పూసలతో కూడిన, చేనేత కళాకారులు రూపొందించిన రాఖీలు ఆకట్టుకుంటున్నాయి. జ్యూయలరీ షాపుల్లో వెండి, బంగారు రాఖీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే గిఫ్ట్ షాపులు, స్వీట్ దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.







# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్ణుత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా

స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుండేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# బలి చక్రవర్తికి రాఖీ పండుగకి సంబంధమేంటి?

**పురాణాలు ఏం చెబుతున్నాయి?**

అన్నా చెల్లెలి అనుబంధం.. జన్మజన్మలా సంబంధం.. జాబిలమ్మకిది జన్మదినం.. కోటి తారకల కోలాహలం' అంటూ ఎన్నో పాటలు అన్నాచెల్లిలి అనుబంధం గురించి వివరిస్తున్నాయి. అన్నయ్య లేదా తమ్ముడు తనకు ఎలాంటి కష్టం వచ్చినా తోడుగా నిలుస్తాడని చెల్లిలి నమ్మకం. తన అన్నకు ఎలాంటి నష్టం రాకూడదని, సమస్యల చిక్కుముడి నుంచి విడుదల కలగాలని, జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ చెల్లెలు రాఖీని కడుతుంది. తన సంతోషాన్ని కోరుకొని రాఖీ కట్టిన చెల్లిలికి అన్నయ్య ఏదో ఒక కానుకను బహుకరించి చెల్లెలి ముఖంలో సంతోషాన్ని చూస్తాడు.. నీకు ఎలాంటి కష్టం వచ్చినా ఈ అన్నయ్య ఉన్నాడమ్మ... నన్ను గుర్తు చేసుకో.. నీకు ఒక ధైర్యంగా ఉంటాను అంటూ అన్నయ్య తన చెల్లెలికి ధైర్యం చెప్తాడు.. సొంత తోబుట్టువులు లేకపోతే కుటుంబంలో లేదా తెలిసిన వారిలో ఎవరినైనా అన్నా అని పిలిచి రాఖీ కడితే వారి మధ్య అన్నాచెల్లిలి బంధం ఏర్పడుతుంది. అది రాఖీకి ఉన్న గొప్పతనం..

మానవీయ సంబంధాలను పటిష్టం చేసేందుకు పరస్పర సోదర భావాన్ని, స్నేహ సౌరభాలను విరజిమ్ముతూ శాంతి సౌభ్రాతృత్వాలను పరిమళింపజేసే అపురూప వేడుక రక్షాబంధనం. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున దేశవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగను రాఖీ పౌర్ణమిగా కూడా పిలుస్తారు. తోబుట్టువుల మధ్య కల్మషం లేని బంధానికి గుర్తుగా, ఆత్మీయత అనురాగాల నడుమ అట్టహాసంగా జరుగుతోంది. సహోదర ప్రేమకు ప్రతిరూపంగా, ఆత్మీయ బంధాలకు సంకేతాత్మకంగా రక్షాబంధనం నిలుస్తోంది. నిద్రావస్థలో ఉన్న మానవీయ విలువలను తిరిగి సాక్షాత్కరింపజేస్తుంది. సభ్య సమాజానికి సంస్కారాన్ని అందిస్తుంది. మానవత్వపు విలువలు కనుమరుగవుతున్న తరుణంలో రాఖీ సాటి మనుషులను ఓదర మానులుగా చూడాలన్న ఆకాంక్షను బలపరుస్తుంది. సంప్రదాయాలు ఉట్టిపడేలా దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకోనున్నారు.

## అసలు నేపథ్యం

దేవ దానవులకు ఉధృత స్థాయిలో యుద్ధం జరుగుతోంది. త్రిలోకాధిపత్యమే లక్ష్యంగా సాగుతున్న రణరంగంలో రాక్షసుల ధాటికి దేవతలే తల్లడిల్లుతున్న సమయం. అమరావతికి అధిపతి దేవేంద్రుడు సైతం నిస్సహాయస్థితికి లోనై తరుణమది. అసహాయ స్థితిలో తన పరివారంతో సహా అమరావతిలో తలదాచుకున్న దేవేంద్రుడి నిశ్చేష్టతను గమనించిన ఆయన సతీమణి శచీదేవికి ఓ ఉపాయం తడుతుంది. రాక్షస రాజుతో తలపడేందుకు భర్తను సమాయత్తపర్చాలని తలుస్తుంది. లయకారుడైన పరమేశ్వరుడిని, లక్ష్మీనారాయణున్ని ఆరాధిస్తుంది. అనంతరం భర్త దేవేంద్రుని చేతికి రక్షా కంకణం కడుతుంది. ఆ ఉత్తేజంతో రాక్షసులతో యుద్ధం చేసి త్రిలోకాధిపత్యం సాధిస్తాడు దేవేంద్రుడు. అలా శచీదేవితో ప్రారంభమైన రక్షాబంధనం కాలక్రమంలో పరిణామం చెందుతూ ప్రస్తుత దశకు చేరుకుంది.

బలిచక్రవర్తి కోరిక మేరకు శ్రీమహావిష్ణువు అతనితో పాటే పాతాళ లోకవాసానికి అంగీకరిస్తాడు. భర్త సాహచర్యం కోసం శ్రీమహాలక్ష్మి రక్షను రూపొందించి బలిచక్రవర్తి చేతికి కట్టి సోదర భావంతో అభ్యర్థించి భర్తను వైకుంఠానికి తీసుకెళ్తుంది. ఈ కారణంగా రక్షాబంధనానికి అంతటి ప్రాధాన్యత ఏర్పడింది. అందుకే రక్షాబంధనం చేసే సమయంలో 'యేనబద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబూబలః తేన త్వా మభీబధ్నామి రక్షే మ చలమా చల' అనే శ్లోక పఠనం చేస్తారు.

## శ్రావణపౌర్ణమి రోజునే హయగ్రీవ జయంతి

మరణమే లేకుండా వరం అనుగ్రహించేలా తపస్సు చేసిన ఓ రాక్షసుడిని లక్ష్మీదేవి కటాక్షిస్తుంది. హయగ్రీవ ముఖాకృతి (గుర్రం రూపంలో ఉన్న తల) రూపంలో ఉన్న వ్యక్తి నుంచి మాత్రమే మరణం సంభవించేలా ఆ రాక్షసుడిని అనుగ్రహిస్తుంది. వర గర్వంతో దేవతలను తీవ్ర ఇక్కట్లు పాలు చేస్తుంటాడు. చివరికి శివుడు ఉపాయంతో మహావిష్ణువు విల్లుకు బాణాన్ని సంధించి తీవ్ర అలసటతో వాలిపోయాడు. అతన్ని నిద్ర లేపేందుకు దేవతలెవరూ సాహసించలేదు. చివరికి ఓ కీటకాన్ని పంపి వింటి నారిని కొరికేలా ప్రోత్సహిస్తాడు. తద్వారా విష్ణువుకు మెలకువ వస్తుందని భావిస్తాడు. కీటకం తాడును కొరకగానే పొరపాటున వింటిని ఉన్న బాణం తగిలి విష్ణువు తల ఎగిరిపోతుంది. దేవీ అనుగ్రహంతో గుర్రం తలను తెచ్చి విష్ణుమూర్తి శరీరానికి అతికించమని చెప్తుంది. అలా పునర్జన్మించిన విష్ణుమూర్తి హయగ్రీవుడి రూపంలో ఆ రాక్షసుని సంహరిస్తాడు. శ్రావణపౌర్ణమి రోజున హయగ్రీవ జయంతి నిర్వహిస్తారు.



# ఆసియాకప్‌లో పలువురు ఆటగాళ్లు ఆడటంపై సందిగ్ధత!?

ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో భారత్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన సంగతి తెలిసిందే. 2-2తో సిరీస్ సమం చేయడంతోపాటు సిరీస్ లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఓవరాల్ గా 33 సెషన్లలో భారత్ ఆధిక్యం దక్కించుకోగా. ఇంగ్లాండ్ కేవలం 21 సెషన్లకే పరిమితమైంది. మరో 18 సెషన్లలో ఇరుజట్లు ఉమ్మడిగా ఆధిక్యంలో నిలిచాయి. అయితే ఈ సిరీస్ లో విశేషంగా రాణించిన కొంతమంది భారత స్టార్లు వచ్చే నెల నుంచి జరగబోయే ఆసియాకప్ లో ఆడటం లేదు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఇంగ్లాండ్ పై 3 టెస్టులు మాత్రమే ఆడిన బుమ్రా.. 14 వికెట్లతో రాణించాడు. తనను మెయిన్ గా టెస్టులకు, అదికూడా ముఖ్యమైన సిరీస్ లలోనే ఆడిస్తుండటంతో టీ20 ఫార్మాట్ లో జరుగుతున్న ఆసియాకప్ కు తను దూరమయ్యే అవకాశముంది. హెడ్ కోచ్ గా గౌతం గంభీర్ శకం మొదలయ్యాక, టీ20లలో యువరక్తంతో ఉరకలెత్తుతోంది. ఈ క్రమంలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఓపెనింగ్ పొజిషన్ లో చోటు దక్కడం లేదు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ కుదురుకోవడంతో ఫస్ట్ చాయిస్ ఓపెనర్లుగా వారినే ఆడిస్తున్నారు. కాస్త స్లోగా ఆడే గిల్.. టీ20 ప్రణాళికల్లో ప్రస్తుతానికి లేదు. అలాగే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కు తను కెప్టెన్ గా ఎన్నికవడంతో ఆసియాకప్ నుంచి తను తప్పుకోక తప్పదు. తను కూడా ఓపెనర్ కాబట్టి, ప్రస్తుతానికి ఓపెనింగ్ పొజిషన్ లో ఖాళీ లేకపోవడంతో తను ఆసియా కప్ లో ఆడలేదు. అలాగే తను వెస్ట్ జోన్ కు ఎంపికవడంతోపాటు



దులీప్ ట్రోఫీలో ఆడటంతో జైస్వాల్ ఆసియా కప్ ను మిస్సవ్వక తప్పదు. 2022 ప్రపంచకప్ తర్వాత టీ20 జట్టులో రాహుల్ అంతగా ఆడటం లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ శాంసన్ ఆడుతుండటంతో తనకు చాన్స్ దొరకడం లేదు. అలాగే రిజర్వ్ లుగా ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మ ఉండటంతోపాటు వయసు పైబడటం కూడా రాహుల్ ను ఈ ఫార్మాట్ కు దూరం చేస్తోంది. అయితే ఐపీఎల్లో తను ఈ ఏడాది 500ంకుపైగా పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ .. ఆసియా కప్ కు కూడా దూరమవడం ఖాయం.

అయితే గత కొంతకాలంగా తను టీ20 ప్రణాళికల్లో లేడు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ ఉండటంతో పంత్ కు చాన్స్ దక్కడం లేదు. అయితే టెస్టుల్లో మాత్రం పంతే ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా ఉన్నాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్లో పేలవ ఫామ్ రిత్యా, కొంతకాలంపాటు టీ20ల్లో జాతీయ జట్టు తరపున చోటు దక్కక పోవచ్చు.

# టెస్టు ర్యాంకింగ్స్‌లో దిగజారిన గిల్ ర్యాంకు




ఇంగ్లాండ్ తో జరిగిన అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ గడ్డపై రాణించలేదని, అతని అత్యధిక స్కోరు కేవలం 30 మాత్రమే అని ఎద్దేవా చేసిన వారికి, తన బ్యాటింగ్ తో సమాధానమిచ్చాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలతోపాటు 754 పరుగులు సాధించి, సిరీస్ లీడింగ్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అలాగే ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన టీమిండియా కెప్టెన్ గా కూడా గిల్ రికార్డులకెక్కాడు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో తన ర్యాంకు దిగజారింది. ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయాడు. ఇందుకు గల కారణం.. అతను ఐదో టెస్టులో విఫలం కావడమేనని తెలుస్తోంది. ఈ టెస్టులో కేవలం 32 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఏకంగా టాప్–9 నుంచి 13కి పడి పోయాడు. అయినా కూడా ఈ మ్యాచ్ లో ఇండియా ఆరు పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసి, సిరీస్ ను 2–2తో సమం చేసింది. ఇక ఈ సిరీస్ లోనే ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ గా నిలిచిన మహ్మద్ సిరాజ్.. లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఆఖరి టెస్టులో ఒక ఫైఫర్ తో సహా తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. తాజాగా ప్రకటించిన ర్యాంకుల్లో 15వ ర్యాంకును దక్కించుకున్నాడు. అదే టెస్టులో విశేషంగా రాణించిన మరో పేసర్ ప్రసిధ్ కృష్ణ కూడా తన కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. తను 59వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక ఈ సిరీస్ లో ఐదో టెస్టులో ఆడిన గస్ అట్కిన్సన్ టాప్ –10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకోగా, ఇంగ్లీష్ లీడింగ్ వికెట్ టేకర్ జోష్ టంగ్ కూడా కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. మరోవైపు ఐదో టెస్టులో సెంచరీతో దుమ్ము రేపిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకన్నాడు. ఈ సిరీస్ లో తొలి టెస్టులో శతకం బాదిన ఈ యువ ఓపెనర్.. ఆ తర్వాత కీలకమైన ఐదోటెస్టు రెండో ఇన్నింగ్స్ లోనూ సెంచరీని బాదాడు. నిజానికి ఈ టెస్టులో టాప్ స్కోరర్ తనే. ఈక్రమంలో అటు ఆస్ట్రేలియా, ఇటు ఇంగ్లాండ్ లోనూ ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా గుర్తింపు పొందాడు. ఇప్పుడీ టాప్–5 ర్యాంకుతో తనలో మరింతగా ఆత్మవిశ్వాసం పొందిందనడలో సందేహం లేదు. జో రూట్, హేరీ బ్రూక్ వరుసగా తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.

## అత్యాచారం కేసులో చిక్కుకున్న క్రికెటర్ హైదర్ అలీ



పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీని అత్యాచారం కేసులో భాగంగా గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు అరెస్టు చేశారు. అతను పాకిస్తాన్ ఎ జట్టుతో కలిసి ఇంగ్లాండ్ పర్యటనలో ఇంగ్లాండ్ లయన్స్‌తో ఆడటానికి వెళ్ళాడు. మాంచెస్టర్ పోలీసులు ఇమెయిల్ ద్వారా, "సోమవారం, ఆగస్టు 4, 2025న అత్యాచారం గురించి ఫిర్యాదు అందిన తర్వాత, మేము 24 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశాము" అని తెలిపారు. పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లో జన్మించాడు. 24 ఏళ్ల ఈ క్రికెటర్ పాకిస్తాన్ తరపున వన్డే, టీ20లలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు, అతను భారత్‌తో జరిగిన ప్రపంచ కప్‌లో మ్యాచ్ ఆడాడు. అతనికి ఆటలో రోహిత్ శర్మ ఆదర్శమని చెబుతుంటాడు. అతను పీఎస్ఎల్ లో ఇస్లామాబాద్ యునైటెడ్ తరపున ఆడతాడు. 2023లో ఇంగ్లాండ్ కౌంటీ క్లబ్ డెర్బీషైర్‌లో ఆడాడు. హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లోని అటాక్‌లో జన్మించాడు, అతని తండ్రి భూస్వామి. అతని సోదరుడు రావల్పిండి రామ్స్ తరఫున ఆడాడు. 2015లో హైదర్ టేప్ బాల్ క్రికెట్‌తో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించాడు, కొన్ని నెలల తర్వాత అతను అల్ ఫైసల్ క్రికెట్ క్లబ్‌లో చేరాడు. హైదర్ అలీ సెప్టెంబర్ 2019లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించాడు. తర్వాత ఏడాది అంటే సెప్టెంబర్ 1, 2020న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. వికీపీడియా ప్రకారం, అలీ భారతీయ క్రికెటర్ రోహిత్ శర్మను తన ఆదర్శంగా తీసుకుంటాడని తెలుస్తోంది. హైదర్ అలీ 35 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో భారత్‌తో కేవలం ఒకే మ్యాచ్ ఆడాడు, అది కూడా ప్రపంచ కప్‌లో. అతను 23 అక్టోబర్ 2022న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌లో ఆడాడు. అయితే, అతను అందులో సరిగా ఫెర్ఫార్మ్‌చేయలేకపోయాడు. అతను కేవలం 2 పరుగులు చేసి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ విరాట్ కోహ్లీ 82 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అలీ నవంబర్ 1, 2020న జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేశాడు. దీనికి ముందు, సెప్టెంబర్ 1, 2020న, అతను ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లో టీ20 అరంగేట్రం చేశాడు. అతను 2023లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అయితే అతను త్వరలో జాతీయ జట్టులోకి తిరిగి వస్తాడని భావించారు, కాని అంతకు ముందే అత్యాచారం ఆరోపణలు వచ్చాయి. దీని తరువాత, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు విచారణ పూర్తయ్యే వరకు అతన్ని సస్పెండ్ చేసింది. హైదర్ అలీ 2 వన్డే మ్యాచ్‌లలో మొత్తం 42 పరుగులు చేశాడు. 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 32 ఇన్నింగ్స్‌లలో అలీ 124.69 స్ట్రైక్ రేట్‌తో 505 పరుగులు చేశాడు, ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

# జడేజా నిలకడైన బ్యాటర్..

### ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించాడు

### జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై మాజీ క్రికెటర్ అజయ్ జడేజా ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్ గడ్డపై అత్యంత నిలకడగా రాణించిన బ్యాటర్ అని కొనియాడాడు. ఐదు టెస్టల అండర్సన్–సచిన్ ట్రోఫీలో రవీంద్ర జడేజా 10 ఇన్నింగ్స్‌ల్లో 86 సగటుతో 516 పరుగులతో రాణించాడు. ఇందులో ఐదు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం ఉంది. మరోవైపు శుభ్‌మన్ గిల్ 754 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి భారత కెప్టెన్‌గా చరిత్రకెక్కాడు. దాంతో ఈ సిరీస్ 2–2తో సమమైంది. తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అజయ్ జడేజా.. శుభ్‌మన్ గిల్ కంటే రవీంద్ర జడేజా మెరుగ్గా, నిలకడగా రాణించాడని కొనియాడాడు. ' రవీంద్ర జడేజా గురించి ఏం చెప్పాలి? అతను ఏం చేయగలడో అది చేశాడు. అద్భుత ప్రదర్శన కనబర్చాడు. శుభ్‌మన్ గిల్ 754 పరుగులు చేశాడు. అతను అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడని అందరూ కొనియాడుతున్నారు. జడేజా 500 ప్లస్ రన్స్ చేశాడు. కానీ శుభ్‌మన్ గిల్ కంటే నిలకడగా రాణించాడు. అతను నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఔట్ అవ్వలేదు. మరో ఎండ్‌లో అతనికి సహకారం లభించలేదు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల్లో మాత్రమే త్వరగా ఔటయ్యాడు. రవీంద్ర జడేజా ప్రదర్శనతోనే టీమిండియా ఈ సిరీస్‌ను సమం చేసుకుంది. లార్డ్స్ టెస్ట్‌లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఆఖరి టెస్ట్‌లో మెరుగ్గా ఆడాడు.'అని అజయ్ జడేజా చెప్పుకొచ్చాడు.



# 17 ఏళ్లకే కెప్టెన్.. వరల్డ్ రికార్డు నమోదు!



టీమిండియాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి రికార్డుల గురించే ఇటీవల కాలంలో ఎక్కువగా చర్చ జరిగింది. అయితే, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన మరొక యువ కెప్టెన్ జాక్ వుకుసిక్ గురించి తెలుసుకుందాం. ఈ యువ క్రికెటర్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు. టీనేజ్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడం అనేది ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడం అనేది చాలా అరుదు. ఇప్పుడు జోక్ వుకుసిక్ అనే 17 ఏళ్ల యువ క్రికెటర్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయసులో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. జోక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రొయేషియా తరపున సైప్రస్‌పై కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి ఈ రికార్డును సాధించాడు. 2022లో ఫ్రాన్స్ కెప్టెన్ నోమాన్ అమ్జాద్ (18 ఏళ్ల 24 రోజులు) పేరిట ఉన్న రికార్డును జోక్ బద్దలు కొట్టాడు. కొద్ది రోజుల క్రితం, వైభవ్ సూర్యవంశీ అనే 14 ఏళ్ల యువ క్రికెటర్ టీ20ల్లో అతి చిన్న వయసులో సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. అదే విధంగా, జోక్ వుకుసిక్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాదు, టీ20లలో కూడా కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు క్రికెటర్‌గా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ చిన్న వయసులో సెంచరీ సాధిస్తే, జోక్ వుకుసిక్ చిన్న వయసులో కెప్టెన్‌గా నిలిచి రికార్డు నెలకొల్పాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో కెప్టెన్సీ చేసిన రికార్డు గతంలో పాకిస్తాన్ ఆటగాడు తైమూర్ అలీ పేరిట ఉండేది. అతను 2009లో 17 ఏళ్ల 358 రోజుల వయసులో క్వెట్టా బియర్స్‌కు కెప్టెన్సీ చేశాడు. 16 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఆ రికార్డును జోక్ వుకుసిక్ బద్దలు కొట్టాడు. ఈ యువ క్రికెటర్ భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తాడని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


# చెన్నైకి గుడ్ బై చెప్పనున్న అశ్విన్!

2026 ఐపీఎల్ సీజన్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ట్రేడింగ్?పై రోజుకో ?చర్చ తెరపైకి వస్తుంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ జట్టును వీడేందుకు నిర్ణయించుకున్నాడని రీసెంట్?గా వార్తలు రాగా, సీనియర్ ప్లేయర్లు రవిచంద్రన్ అశ్విన్ కూడా అదే బాటలో నడిచేందుకు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. తాజాగా అతడు కూడా తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్? ఫ్రాంచైజీకి రిక్వెస్ట్ చేశాడనని సమాచారం. రవిచంద్రన్ అశ్విన్ తనను రిలీజ్ చేయాలని చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్?మెంట్?కు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. అయితే దీనిపై అశ్విన్ నుంచి గానీ లేదా ఫ్రాంచైజీ నుంచి గానీ, అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఐపీఎల్ తొలి ఎడిషన్? నుంచి ఆడుతున్న అశ్విన్, 2008 నుంచి 2015 వరకు చెన్నైతోనే ఉన్నాడు. ఆ తర్వాత దాదాపు తొమ్మిది సీజన్లలో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, పుణె సూపర్ జెయింట్స్ తదితర జట్లకు ఆడాడు. ఇక దాదాపు పదేళ్ల తర్వాత ఈ సీజన్?లోనే అశ్విన్ చెన్నైలో చేరాడు. అశ్విన్?ను చెన్నై 2024లో జరిగిన మెగావేలంలో రూ.9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. 2025 సీజన్?లో 9 మ్యాచ్?లు ఆడిన అశ్విన్ 7 వికెట్లే తీసి నిరాశపర్చాడు. అయితే ఇప్పుడు చెన్నై నుంచి వెళ్లిపోయి, రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహించాలను అనుకుంటున్నట్లు సమాచారం. అయితే అశ్విన్ వచ్చే ఏడాది ట్రేడింగ్ లేదా వేలంలోకి వెళ్లడం అనేది పూర్తిగా చెన్నై ఫ్రాంచైజీ నిర్ణయమే.




# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్





ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.



## మళ్లీ లైన్‌లోకి వచ్చిన అనుపమ

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

## సుధీర్ బాబు జటాధార



'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



## కాంతారా నుంచి కనకవతి పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు- ప్రకటించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.

## అషు రెడ్డి.. చీరలో కూడా హై గ్లామర్ ట్రీట్!



ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన అషు రెడ్డి తరచూ సోషల్ మీడియా వేదికగా తన ఫోటోషూట్లతో, స్టైల్ స్టేట్మెంట్లతో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఒకవైపు సినిమాలు, వెబ్ షోలు, యాంకరింగ్, మరోవైపు ఇన్‌స్టాగ్రామ్‌లో రకరకాల లుక్స్ తో ఫాలోవర్లను పెంచుకుంటోంది. ఆమె పోస్ట్ చేసే ప్రతి ఫోటో సెకండ్లలో వైరల్ అవుతూ ట్రెండింగ్ లోకి వస్తుంటుంది.

లేటెస్ట్ గా అషు రెడ్డి ఒక ట్రెడిషనల్ లుక్‌లో నెటిజన్లను మెస్మరైజ్ చేసింది. చక్కటి చీరతో క్లాసీ మేకోవర్‌లో ఫోటోషూట్ చేసింది. మెస్మరైజ్ చేసే చిరునవ్వుతో, స్మార్ట్ పోజులతో అషు ఎట్రాక్షన్ పెంచింది. మోడ్రన్ ఎలిగెన్స్‌తో పాటు సాంప్రదాయ హంగు కలిపిన ఈ లుక్స్ కి నెటిజన్లు ఫిదా అయి-ుపోయారు. క్రీమ్ కలర్ కాంబినేషన్‌లో ఉండే ఈ చీరలోని ఫ్లోరల్ డిజైన్, లైట్ మెటీరియల్ స్టైలింగ్ అషు లుక్‌ని మరింత అందంగా చూపించింది.

ఈ ఫోటోలకి "మాయం అయింది నా మనస్సు నీ వల్ల" అంటూ క్యాప్షన్ పెట్టింది. హ్యాష్‌ట్యాగ్స్‌తో పాటు, తన ఫోటోషూట్ బృందానికి క్రెడిట్ ఇస్తూ పోస్ట్ చేసింది. ఆమెను ఫాలో అయ్యే అభిమానులు, స్నేహితులు కామెంట్స్‌లో వర్షంలా ప్రశంసలు కురిపిస్తున్నారు. "సింప్లిసిటీకి, బ్యూటీకి పర్‌ఫెక్ట్ డెఫినిషన్", "గార్జియస్", "ఫెయిరీ టేల్ లుక్" అని కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. అషు రెడ్డి ట్రెడిషనల్ లుక్‌లోనూ ఎంత స్టన్నింగ్‌గా కనిపించగలదో మరోసారి నిరూపించుకుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463